
షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

## రేషన్ కార్డుల పంపిణీకి
# కసరత్తు

- పలు డిజైన్‌లను సిఎంకు చూపించిన అధికారులు
- ఈ కార్డుల కోసం షార్ట్ టెండర్లను పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధం
- కార్డుల పంపిణీపై వేగం పెంచిన ప్రభుత్వం

**ఏటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీకి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. కొత్త దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసిన వారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు కోటి రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నది. కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు పోస్ట్‌కార్డు సైజులో ఉండేలా రూపొందిస్తున్నారు. కార్డుపై ప్రభుత్వ లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలు ఉండే అవకాశం ఉంది. రేషన్ షాపు నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, అడ్రస్ తదితర సమాచారంతోపాటు, ఆధునిక సాంకేతికతగా బార్ కోడ్ లేదా క్యూఆర్ కోడ్ పొందుపరిచే యోచనలో ఉన్నారు.రేషన్ షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్, బయోమెట్రిక్ విధానం ద్వారా నిత్యావసర సరఫరా సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే పారదర్శకత పెరిగి, అనర్హులకు రేషన్ సరఫరా నివారించేందుకు వీలవుతుంది.ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుమీద అందజేస్తోంది. అదే విధంగా, రేషన్ కార్డులను కూడా గృహిణి పేరుమీద జారీ చేయాలని నిర్ణయించింది. ఈ చర్య ద్వారా కుటుంబాలకు సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు.కుటుంబ ఫోటోలను కార్డుపై అద్దాలా? వద్దా? అనే అంశంపై చర్చలు జరిగాయి. తరచుగా కుటుంబ సభ్యుల్లో మార్పులు జరిగే అవకాశాన్ని - మిగతా3లో




## కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుడదు
- కృష్ణా జలాల వినియోగం పర్యవేక్షణకు టెలీమెట్రీని ఏర్పాటు చేయాలి
- మేడిగడ్డపై విచారణనువేగంగా పూర్తిచేయాలి
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వాలి
- రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలి
- జలమంత్రుల సమావేశంలో నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్

కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని నీటి పారుద ల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మూసీ నది, నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ఉదయపూర్‌లో నిర్వహించిన 2వ అఖిల భారత రాష్ట్ర జల మం త్రుల సమావేశం 2025లో - మిగతా3లో

## భవిష్యత్తులో
# కాంగ్రెస్ మళ్లీ గెలవదు

- తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం
- ఈసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్‌ఎస్‌కు ఏమీ కాదు
- ముఖ్యమంత్రిపై ఇంత త్వరగా వ్యతిరేకత వస్తుందని ఊహించలేదు
- తెలంగాణ ప్రజల కోసం బీఆర్‌ఎస్ మాత్రమే పోరాడగలదు
- తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్‌ఎస్‌కు మాత్రమే తెలుసు
- కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న కేసీఆర్
- ఏప్రిల్ 27న బీఆర్‌ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం



హైదరాబాద్

తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం తథ్యమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మనం తప్పకుండా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్‌ఎస్‌కు ఏమీ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్‌ఎస్ అని ఆయన ఉద్ఘాటించారు. గత గాయాల నుండి కోలుకున్న తెలంగాణను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే స్థితికి తీసుకువెళు తోందని విమర్శించారు. తెలంగాణ మరోసారి దోపిడీ, వలసదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రజల శాశ్వత విజయమే బీఆర్‌ఎస్ లక్ష్యమని కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుత ఈ ముఖ్యమంత్రిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇంత త్వరగా ఆయనపై వ్యతిరేకత వస్తుందని ఊహించలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్‌ఎస్‌కు మాత్రమే తెలుసని, వారి కోసం మన పార్టీ మాత్రమే పోరాడగలదని ఆ పార్టీ అధినేత, - మిగతా3లో




## ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్

- ప్రకటనదారులకు వాటిని అద్దెకివ్వాలని భావిస్తున్న మాడా
- ఖర్చుల తగ్గింపు కోసం నిబంధనలను పక్కనపెడుతున్న కంపెనీలు
- సరైన పునాది, ఇనుప చానెల్స్ లేకుండా హోర్డింగుల నిర్మాణం
- మాడా నిర్ణయంతో కంపెనీల ఇష్టారాజ్యానికి బ్రేకులు
- త్వరలో ముంబైవ్యాప్తంగా సొంత స్థలాల్లో స్వయంగా హోర్డింగుల నిర్మాణం



## తాగునీటి వ్యవస్థ స్థిరీకరణకు నిధులు మంజూరు చేయండి

- నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదు
- అది మానవాళి మనుగడకు జీవనాధారం
- స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు
- ఆ హక్కుని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే
- వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలి
- జలశక్తి సదస్సులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

న్యూఢిల్లీ

తెలంగాణలోని తాగునీటి వ్యవస్థ స్థిరీకరణ కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీతి ఆయోగ్ గతంలో సిఫార్సు చేసిన విధంగా కనీసం రూ.16 వేల కోట్లను మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఏటా తాగు నీటి అవసరాల కోసం తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ. 5 వేల కోట్లను వెచ్చిస్తుందని - మిగతా3లో

## మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే



- 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం
- కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు.
- ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా ,మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం.
- కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి

హైదరాబాద్

బీఆర్‌ఎస్ శ్రేణులు వాస్తవాలు మాట్లాడుతుంటే.. అవి జీర్ణించుకోలేని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్‌ఎస్ నేతలపైన కేసీఆర్ మండిపడ్డారు. 'ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ - మిగతా3లో



## రాష్ట్రాలకు వరద సాయం నిధులు

- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా
# బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ని గెలిపించాలి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి




**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 :**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు ఈ సందర్భంగా బుధవారం ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షులు బాయి లింగా రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్, మెదక్ ,నిజామాబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ గెలుపు తో రానున్న స్థానిక సంస్థల్లో బీజేపీ పార్టీ విజయం ఖాయమని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది అన్నారు. అంతకు ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబును శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దోనికెన నవీన్ సుంచు రణధీర్ పంతగి వెంకటేష్ శక్తి కేంద్రాల ఇంచార్జి లు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకటన కంపెనీల ఆగడాలకు ‘మాడా’ చెక్




**దాదర్:** ముంబైవ్యాప్తంగా ఖాళీస్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని అద్దెకివ్వాలని మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలఫ్‌మెంట్ అథారిటీ (మాడా) నిర్ణయించింది. త్వరలోనే ఈ నిర్ణయానికి ఆమోదముద్ర వేయనుంది. ముంబైసహా ఉప నగరాలలో అనేక చోట్ల మాడాకు సొంత స్థలాలున్నాయి. వీటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని ప్రకటనల కంపెనీలకు అద్దెకు ఇవ్వనుంది. ఇప్పటికే బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తమ సొంత స్థలాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రకటనల కంపెనీలకు అనుమతినిచ్చింది. వీటి ద్వారా ఏటా కొన్ని కోట్ల రూపాయలు అదనంగా అర్జిస్తోంది. ఇదే తరహాలో మాడా హోర్డింగులు నిర్మించి అద్దెకు ఇవ్వాలని భావిస్తోంది.

**హోర్డింగులపై ప్రత్యేక సర్వే...**

గతేడాది వర్షా కాలంలో ఘాట్కోపర్‌లోని చడ్డా నగర్‌లో 80/80 అడుగుల భారీ హోర్డింగ్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకుపై కూలింది. ఈ ఘటనలో సుమారు 14 మంది చనిపోగా 60పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో అప్రమత్తమైన మాడా తమ సొంత స్థలాల్లో ఏర్పాటుచేసిన హోర్డింగులపై సర్వే చేపట్టి వాటి స్థితి గతులను పరిశీలించింది. ఈ సర్వేలో మొత్తం 62 భారీ హోర్డింగులకు గానూ 50 హోర్డింగులకు మాత్రమే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఉందని తేలింది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన మిగిలిన 12 హోర్డింగులను నేలమట్టం చేసింది.నిబంధనల ప్రకారం కంపెనీలు హోర్డింగులు ఏర్పాటు చేసే ముందు బీఎంసీ నుంచి కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఆ తరువాత స్థలం యజమానిగా మాడా నుంచి ఎన్‌ఓసీ తీసుకోవల్సి ఉంటుంది. కానీ హోర్డింగుల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీ హోర్డింగుల ఏర్పాటుకు పటిష్టమైన పునాది, బేస్‌మెంట్, ఇనుప చానెళ్లు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే అవి గాలివేగాన్ని తట్టుకుని నిలబడగలుగుతాయి. అయితే కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు ఖర్చుల తగ్గింపుకోసం నామమాత్రంగా పునాదులు తవ్వి హోర్డింగులు నిర్మించి ప్రకటనల కంపెనీలకు లీజుకు ఇస్తున్నారు. ఇలాంటి హోర్డింగులు వర్షాకాలంలో వేగంగా వీచే గాలుల తాకిడికి తట్టుకోలేక నేల కూలుతున్నాయి. ఫలితంగా భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంటోంది. ఘాట్కోపర్‌లో గతేడాది జరిగిన హోర్డింగ్ ప్రమాదానికి ఇదే ప్రధాన కారణమని తేలింది. అనుమతి 40/40 అడుగులకు తీసుకుని రెట్టింపు సైజ్( 80/80)హోర్డింగును ఏర్పాటుచేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ సొంత స్థలాల్లో స్వయంగా పటిష్టమైన పునాదులతో, బేస్‌మెంట్‌తో హోర్డింగుల ఇనుప చానెళ్లు నిర్మించి అద్దెకివ్వాలని మాడా భావించింది.

## ప్రయాగ్‌రాజ్ గంగా, యమునా నదీ జలాల్లో
# ప్రమాదకరస్థాయిలో బ్యాక్టీరియా

**కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధుల ముప్పు**

**100 మిల్లీలీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్**

**బ్యాక్టీరియాను గుర్తించిన సిపిసిబి**



**న్యూఢిల్లీ :** ప్రయాగ్‌రాజ్ లోని గంగా, యమునా న దీ జలాల్లో మహా కుంభమేళా సందర్భంగా కొన్ని కో ట్ల మంది స్నానాలు ఆచరించడంతో మానవ, జంతు మల విసర్జనాల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరి యా విపరీతంగా వ్యాపించించడం ఆందోళన కలిగిస్తోంది. ఈమేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక సమర్పించింది. గంగా యమునా జలాల్లో అత్యధికంగా కోలీఫామ్ బ్యాక్టీరియా విస్తరించడంతో స్నానాలకు కావలసిన ప్రమాణాలు లేవని వెల్లడించింది. ఫిబ్రవరి 3న సమర్పించిన ఈ నివేదికలో ప్రయాగ్‌రాజ్ లోని సంగం వద్ద వివిధ పాయింట్ల వద్ద , ముఖ్యంగా షా హిస్నాన్ వద్ద కోలీ బ్యాక్టీరియా అత్యధికంగా ఉందని పేర్కొంది. నీటి నాణ్యత గురించి వివరిస్తూ ఒక 100 మిల్లీ లీటర్ల నీటిలో 2500 కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని,అంత కు మించి ఉంటే చర్మసంబంధ వ్యాధులు వస్తాయని నివేదిక వెల్లడించింది. అయితే ఫిబ్రవరి 4న సిపిసిబి నమోదు చేసిన వివరాల ప్రకారం గంగానదిలో శాస్త్రి బ్రిడ్జి ముందు 100 మిల్లీ లీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు వరకు ఉండగా, సంగం వద్ద 7900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు కనిపించాయన నివేదిక వివరించింది. సంగం ప్రదేశానికి 2 కిమీ ముందుగా గంగా నదిపై శాస్త్రి బ్రిడ్జి ఉంది. సంగం వద్ద గంగానదితో కలిసే ముందు యమునా నదిలో పాత నైని బ్రిడ్జి వద్ద 100 మిల్లీ లీటర్ల నీటిలో 4900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు బయట పడ్డాయి. షాహిస్నాన్ ఆచరించే రోజుల్లో ఒకటైన బసంత్ పంచమి నాడు ఈ డేటాను సేకరించారు. ఫిబ్రవరి 3న బసం త్ పంచమి వచ్చింది.కోలీఫామ్ బ్యాక్టీరియా వల్ల అస్వస్థత కలగకపోయినప్పటికీ, మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్‌లు, లేదా ఏకకణ సూక్ష్మజీవులు (ప్రోటోజోవా) తదితర హానికరమైన క్రిములు కారణంగా కలరా, టైఫాయిడ్, అతిసారం, హెపటిటిస్, జియార్డైయాసిస్, గినియా క్రిములు, సిస్టోసొమియాసిస్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఈ విధమైన జలకాలుష్యంతో అనారోగ్య పరిస్థితులు దాపురించడమే కాకుండా, తాగడానికి, స్నానం చేయడానికి ఏమాత్రం పనికిరానివిగా నీళ్లు తయారవుతాయి. రైతులు కూడా ఈ జలాలనే తమ సాగుకు ఉపయోగించడం వ్యాధులకు దారి తీస్తోందని న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ హెచ్చరించింది. వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా లేకపోవడం బ్యాక్టీరియా స్థాయిలు పెరిగిపోయి, రైతుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో 1990 లో నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. మల పరీక్షలో కొంకిపురుగులు 41.7 శాతం, నులిపురుగులు 29.2 శాతం, ట్రైచూరియాసిస్ అనే పేగులకు సంక్రమించే పెద్ద నులిపురుగులు 16.7 శాతం, జియార్డియా అనే చిన్న పేగుల్లో వ్యాపించే నులిపురుగులు 33.3 శాతం ఉన్నట్టు తేలింది. దీనికి తోడు చర్మ వ్యాధులు 42.5 శాతం వరకు వ్యాపిస్తుంటాయని అధ్యయనం హెచ్చరించింది.

## నెరెళ్ళ వారి 71 వ పెళ్ళి కానుక అందజేత



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 19:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని తిమ్మాపుర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమలత – దేవేందర్ లు అందచేస్తున్న తమ ఉరి అడ్డ బిడ్డకు నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను బుధవారం సుంకే గంగారాం – లక్ష్మి దంపతుల కుమార్తె సారిక – రాజకుమార్ ల వివాహానికీ ఐదు వేల పదహారు రూపాయల విలువ గల చెక్కును బర్దిపూర్ తాజా మాజీ సర్పంచ్ సంగం సాగర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేందర్ గోధూర్ తాజా మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ మెండీ వనిత కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాది గూడ ముస్లిం
## గ్రేవ్ యార్డ్ ను కబ్జాదారుల చెర నుండి కాపాడండి




**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 19:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ 6 వ డివిజన్ పరిధిలో గల ముస్లిం గ్రేవ్ యార్డ్ ను కబ్జాదారుల నుండి కాపాడాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని పొంగులేటి టీం మెంబెర్ ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్) సహాయంతో మర్యాద పూర్వకంగా కలిసిన షైక్ జమీల్,మైనారిటీ సోదరులు. ముస్లిం గ్రేవ్ యార్డ్ బౌండరీ వాల్ నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా రెవిన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## మేడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా సామ్రాట్
## ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలు







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 19:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా శోభాయాత్ర (బైక్ ర్యాలీ) ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని మేడిపల్లి గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంగన్ వాడి కేంద్రాల్లో
## తల్లులకు,పిల్లలకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ అధికారి లక్ష్మి రాజం





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 19:** అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం అంగన్వాడీ టీచర్లు ను ఆయా లను ఆదేశించారు. ఎల్లారెడ్డి పేటలోని హరిదాసు నగర్ రాగట్లపల్లి, ధూమాల , అల్మాస్ పూర్ లోని కేజీ బీవీ పాఠశాలను,వీర్నపల్లి మండలంలో వీర్నపల్లి, బాబాయ్ చెరువు తాండా అంగన్వాడీ పాఠశాలను, మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ స్కూల్ పాఠశాలను, రుద్రంగి మండలంలో వీరుని తండా, దిగావత్ తండా, అడ్డ బోర్ తండా, మానాల, బడి తాండాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్యను, హాజరు రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఆరోగ్య లక్ష్మి లో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి పిల్లలకు,గర్భిణులకు,బాలింతలకు నాణ్యమైన రుచికరమైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 19:** ఎల్లారెడ్డి పేట మండల రాచర్ల గొల్లపల్లి లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నిరుపేద అందె మల్లయ్య కుటుంబానికి గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్, గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు గోగురి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అందె బాబు, అందె బాబయ్య, అందె దేవరాజు ,పిట్ల ఎల్లయ్య, అందె సురేష్ ,అందె గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్టు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 19:** గత కొంత కాలంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు మరియు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి మల్లాపూర్ ఎస్సై కే రాజు లు నిందితుడి నుండి 103 గ్రాముల బంగారు ఆభరణాలు, 125.3 గ్రాముల వెండి ఆభరణాలు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ 11 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు .జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మెట్ పల్లి డిఎస్పీ ఏ రాములు పర్యవేక్షణలో, మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని గుర్తించి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా, మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడిని అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు వీర ముష్టి కులానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ పుండలిక్ విజయ్(28) తండ్రి గజ్జారం స్వస్థలం బైంసా నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి రాజీవ్ నగర్, బైంసాలో ఉండేవాడు. అతనికి నలుగురు అన్నదమ్ములు, ఇద్దరు అక్కలు ఉన్నారు. నలుగురు అన్నదమ్ములలో లక్ష్మణ్ మూడవ వాడు. 6వ తరగతి వరకు బైంసాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో తండ్రి కొట్టడంతో ఇంటి నుండి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడు. అక్కడ దాతలు



పెట్టిన భోజనం తింటూ రైల్వే స్టేషన్ లోనే పడుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత నాంపల్లిలోని భావర్చి హోటల్ లో 3 సంవత్సరాలు టేబుల్ క్లీనర్ గా పనిచేశాడు. హోటల్ యజమాని జీతం సరిగా ఇవ్వకపోవడంతో గొడవపడి బయటకు వచ్చాడు. నాంపల్లి కూలీ అడ్డాలో కూలీగా పని చేస్తుండగా, ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను పని ఇప్పిస్తానని గుల్బర్గా, కర్ణాటకకు తీసుకువెళ్లి దొంగతనాలు ఎలా చేయాలో నేర్పించాడు. ఒకరోజు ఆ వ్యక్తి లక్ష్మణ్ ను గుల్బర్గా రైల్వే స్టేషన్ లో వదిలి పారిపోయాడు. లక్ష్మణ్ తిరిగి హైదరాబాద్ వచ్చి అక్కడక్కడ పనులు చేస్తూ మద్యం, పేకాటకు బానిసయ్యాడు. కూలీ పనితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. లక్ష్మణ్ ఒంటరిగా బస్సుల్లో వివిధ గ్రామాలకు వెళ్లి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి, బీరువాలు తెరిచి బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు దొంగిలించేవాడు. రోడ్లపై నిలిపి ఉంచిన తాళం లేని మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి, వాటిని ఉపయోగించి మరికొన్ని దొంగతనాలు చేసి, వదిలివేసేవాడు. దొంగిలించిన సొమ్ముతో



లాడ్జిల్లో ఉంటూ జల్సాలు చేసేవాడు. లక్ష్మణ్ ఇప్పటివరకు 40 దొంగతనాలు చేయగా, 28 కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించింది. అతను గతంలో మూడుసార్లు (మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్) పోలీసుల నుండి తప్పించుకుని పారిపోయాడు. చివరగా, ఆగస్టు 2024లో నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండలంలో ఒక దొంగతనం, అక్టోబర్ 2024లో కమ్మర్పల్లి మండలంలో ఒక దొంగతనం చేసి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడు. డిసెంబర్ 2024లో బెయిల్ పై బయటకు వచ్చి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో ఒక దొంగతనం, ముత్యంపేట గ్రామంలో మరొక దొంగతనం, మెట్పల్లి పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం, మేడిపల్లి మండలం దమ్మన్నపేట లో మరొక దొంగతనం చేశాడు. ఈ అంతర్ జిల్లా గజ దొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే రాజు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మెట్ పల్లి డిఎస్ పి ఏ రాములు లు ప్రత్యేకంగా అభినందించారు.

## హుజూరాబాద్ ప్రత్యేక అధికారి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 19:** హుజూరాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మరియు జాయింట్ కలెక్టర్ వచ్చిన సందర్భంగా ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులు మరియు ప్లాస్టిక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీసీ ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు మరియు ఆసరా పెన్షన్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని హుజూరాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వాడుతున్నందున ప్రజలు అనారోగ్యానికి గురై క్యాన్సర్ బారిన పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని 2022 లో చట్టం అమలు అయిందని ఆ చట్టాన్ని అమలు పరచాలని జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు . వెంటనే స్పందించి అమలు పరిచేలా క్రింది అధికారులకు ఆదేశాలు జారీచేశారు .ఇట్టి కార్యక్రమంలో మార్త రవీందర్ వేల్పుల ప్రభాకర్ ఈవిఆర్ నరసయ్య ఆర్ఆర్ పతి బత్తిని సంజీవ్ ఎం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 18:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం గుండ్ల పల్లి గ్రామానికి చెందిన పల్లి కొండ నారాయణ (42) వృత్తి రీత్యా చేపలు పడుతూ జీవిస్తుంటారు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఎప్పటిలాగానే ఉదయం 8 గంటల సమయంలో తన కులస్థుల తో కలిసి పోరుమల్ల గ్రామ శివారులోని పాములవర్తి కుంటలో చేపలు పట్టడానికి వెళ్ళగా చేపలు పట్టే క్రమంలో కుంటలో కాలుజారి బండరాయి పై పడగా తలకు బలమైన గాయం కాగా వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల లక్ష్మీ నరసింహ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరిశీలించి మెదడులో రక్తం గడ్డ కట్టిందని ఆపరేషన్ చేయాలని, కరీంనగర్ తీసుకెళ్ళమని చెప్పగా కరీంనగర్ అకిరా హాస్పిటల్ కు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించారు అయినా కూడా మృతుడు కోమాలో నుండి బయటకు రానందున మృతుడి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున తిరిగి అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 8 గంటల సమయంలో చనిపోయాడని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడి భార్య పల్లి కొండ సత్యవతి ఫిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్సై శ్యాం రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ రిజిస్ట్రార్ లేక రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో జాప్యం: ప్రభుత్వ ఆదాయానికి గండి




**షణ్ముఖ వెలుగు హైదరాబాదు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 19:** రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే రిజిస్ట్రేషన్ల శాఖ గత కొద్ది రోజులుగా ఈ శాఖ నుంచి వచ్చే ఆదాయం పూర్తిగా తగ్గిపోగా అధికారుల పనితీరు తో కొన్ని చోట్ల మరింత నష్టాన్ని చూడాల్సి వస్తుంది ముఖ్యంగా సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెల రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగుతూ అటు ప్రభుత్వ రెవెన్యూ కు గండి పడుతుండగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. కవాడి గూడలో సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ కొనసాగుతుంది. ఈ కార్యాలయ పరిధిలో మోండా మార్కెట్, రాణిగంజ్, జనరల్ బజార్, ఎంజీ రోడ్, ఎస్డి రోడ్, తదితర ప్రాంతాలు ఈ కార్యాలయ పరిధిలోకి వస్తాయి. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో వివిధ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఈ కార్యాలయానికి ప్రజలు వస్తుంటారు. అయితే గత నెల రోజుల నుంచి ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల రోజుల క్రితం ఇక్కడికి ఓ సబ్ రిజిస్ట్రార్ బదిలీపై రాగా ఆయనకు రెండు, మూడు నెలల్లో పదవి విరమణ ఉంది దీంతో ఇక్కడ బాధ్యతలు తీసుకోవడం ఇష్టం లేక ఆయన సిక్ లీవ్ లో వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఉన్నతాధికారులు ముఖ్యమైన ఈ కార్యాలయానికి సబ్ రిజిస్ట్రార్ ను నియమించక ఆలస్యం చేస్తున్నారు. ఇక్కడ ఉండే సీనియర్ అసిస్టెంట్ కు రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించడం, ఆయనకు దీనిపై పూర్తి అవగాహన లేకపోవడం తో ఒక్కో డాక్యుమెంట్ వారం నుంచి 10 రోజుల సమయం తీసుకుంటున్నారు. దీంతో ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కోసం వచ్చే వారు ఈ జాప్యాన్ని భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమైన ఆస్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇక్కడ జరుగనుండగా అవి ఆగిపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడింది. ప్రజలు వచ్చి రోజుల తరబడి వేచి చూస్తూ ఉండిపోతున్నారు తప్పా ఇక్కడ పనులు కావడం లేదని ప్రజలు అసహనానికి గురవుతున్నారు. కనుక ఇప్పటికైనా సబ్ రిజిస్టర్ ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 19:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సభ్యులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధీరత్వం తో నియంతృత్వాన్ని ఎదిరించి సామాజిక రాజ్య స్థాపన తో అన్ని వర్గాల పాలనకు భాగస్వామ్యం కల్పించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో యువజన సభ్యులు రాము,నాగేష్, బుచ్చన్న, ఎల్లస్వామి, రంగన్న, వెంకటయ్య, మహేష్, గోపాల్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీరంగాపూర్ మండలం హిందు వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను హిందు వాహిని సభ్యులు ఘనంగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు రాజేష్, నవీన్, రాము, అశోక్, మధు కురుమూర్తి, మారుతి నందన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తో మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది

గోసంగి కులాల ప్రతినిధుల ఆవేదన



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19:** రాష్ట్ర గోసంగి కుల సంఘం ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో పత్రికా విలేఖరుల సమావేశంలో గోసంగి కుల రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విధానం ద్వారా మమ్మల్ని మరింత వెనక్కు నెట్టి వేసి మాకు తీవ్ర అన్యాయాన్ని, ఆవేదనను మిగిల్చిందని మాల మాదిగ కుల లా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన గోసంగి కులాన్ని కేవలం 23.351 జనాభా గా చూయించడం చాలా బాధాకరమని దళిత జాతి లో అత్యధిక జనాభా కలిగి విద్య ఉద్యోగ రాజకీయంగా ఎదిగిన మాదిగ సోదరుల మాల ల తో ఉండలేక ఎస్సీ వర్గీకరణ కోరుకున్నారు గోసంగి కులాన్ని మాల ఉప కులంగా చేర్చడం వల్ల తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆవేదన వ్యక్తంచేశారు ప్రభుత్వం 2011 లెక్కలను పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2024 లో కుల గణన ఎందుకు చేశారని జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కు అన్ని ఉప కులాలు మాల, మాదిగ లతో సంబంధం లేకుండా ప్రత్యేక విభాగం ఉండాలని కానీ కమీషన్ అందుకు భిన్నంగా వ్యవహరించిందని మా జనాభా ఆధారంగా మా వాటా ఇవ్వాలని సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మా స్థితిగతులను తీసుకొని మాకు లాభం చేకూర్చాలని

ఎస్సీ ఉప కులాల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 2024 జనాభా లెక్కల ప్రకారం మా గోసంగి కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వం కోరారు.మాల మాదిగ కులాల తర్వాత మాది అత్యధిక జనాభా కలిగిన గోసంగి కుల లలో ఉన్నారు కావున రిజర్వేషన్లు మా గోసంగి కుల నికి ప్రత్యేక గ్రూపుగా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేష్ ఉపాధ్యక్షులు ఔషధం రవిందర్ కోశాధికారి అంకమల్ల రమేష్ అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుమ్మరి రామస్వామి ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ జిల్లా నాయకులు కలమడుగు రమేష్ శ్యామ్ లక్ష్మీ నారాయణ కనకయ్య నరేష్ అశోక్ వీరస్వామి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎమ్మెల్యేలు






**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 19:** చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు వెంకటరెడ్డి సతీమణి పద్మ గారి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నంది కంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఈనాడు ఎడిటర్ డిఎన్ ప్రసాద్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## రక్త దానం చేసిన కాంగ్రెస్ పార్టీ భీమారం మండల సేవా దళ్ అధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 19:** జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పిడుగు లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అర్జెంట్ గా బ్లడ్ అవసరం ఉందని వైద్యులు తెలపగా వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ భీమారం మండల సేవాదళ్ అధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి కాటి పెల్లి రాజు లు రెండు యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు వారిని కుటుంబ సభ్యులు హాస్పిటల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు .గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం ప్రతి ఒక్కరికి మంచిదని ఆరోగ్యంగా ఉండాలంటే రక్తం దానం చేయాలన్నారు

## ఘనంగా "మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్" 359వ జయంతి వేడుకలు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 19:** 132 – జీడిమెట్ల డివిజన్ హెచ్ఐఎల్ ఏరోనాటికల్ కాలనీ శివాజీ సర్కిల్ వద్ద "మరాఠా యోధుడు చత్రపతి శివాజీ" 359వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గెరిల్లా సైన్యంతో శత్రువుల ఊహలకు అందని విధంగా యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించి మొగల్ పాలకులను ఓడించి, ప్రత్యర్థులే శివాజీ మహారాజును ఛత్రపతి గా కీర్తించేలా మరట్వాడా సామ్రాజ్యాన్ని విస్తరించి, నమ్ముకున్న వారికి వెన్ను గా నిలిచిన గొప్ప చక్రవర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, యేసు, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ షాకీర్ సిద్ధిఖీ ని ఘనంగా సన్మానించిన రబ్బానీ పుర కాలనీ వాసులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19:** కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బాని పుర వరకు కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధిఖీ ని ఘనంగా సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు. కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు లేకపోవడంతో వర్షాకాలంలో నీళ్లు ఇండ్ల లోకి వచ్చేవని వాటితో పాటు పాములు, కప్పల బెడద ఉండేదని,రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీసీ రోడ్డు, మురుగు కాలువ, కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యలు తొలగిపోతాయని తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సంబధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్,చందు, హన్మంతు, అనిత, అప్సరి, బేగం, హసీనా, సురేష్, సంగీత, శాంత, రాము, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ను కలిసిన మేడిపల్లి కథలా పూర్ మండలాల నాయకులు






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 19:** సెంటర్ కోర్ట్ హొటల్లో జరిగిన ఎస్సీ కమిషన్ సమావేశం లో పాల్గొని వస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను మర్యాద పూర్వకంగా కలిసిన కథలా పూర్ మేడిపల్లి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు త్వరలో మేడిపల్లి కథలా పూర్ మండలాల్లో పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానించగా సానుకూలంగా స్పందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ మొలిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు కలిగొట రాజం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెడ్డు శేఖర్, మండల నాయకులు బాలే నిలకంఠం, బొడ్డు గణేష్, పోడేటి అర్జున్, శనిగారపు గణేష్, తెడ్డు ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేసిన ఎంపీ ఈటల రాజేందర్







**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 19** నేటి యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి లోక సభ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కమలా పూర్ మండలం నేరెళ్ల గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలు ఆరె సంక్షేమ సంఘం నేరెళ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యం బాసిరి కిరణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మహారాష్ట్ర లో సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజీ స్వశక్తితో ఒక రాజ్యాన్ని స్థాపించి,దేశంలోని బహుజనుల చీకటి బతుకుల్లో దారి దివిటీ అయ్యాడని, స్వరాజ్యం లో రైతులు, స్త్రీలు, అస్పృశ్యులు, గిరిజనులు, సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి బహుజన నిర్మాణం ఎలా ఉండాలో శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శం అని, ఆయన మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టు పెల్లి శివాజీ మాట్లాడుతూ రాజులు పోయారు,రాజ్యాలు విచ్ఛిన్నమయ్యాయి కాని శివాజీ లాంటి బహుజన పాలకుడిని కీర్తి ప్రపంచానికి చాటాలన్నారు. వియత్నాం వంటి దేశం ఛత్రపతి స్ఫూర్తితో యుద్ధంలో విజయం సాధించిందని పేర్కొన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ ఓబీసీ కోసం నిరంతరం పోరాడుతున్నామని ఆ కలను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ అనంతరం బూర్గుల సమ్మయ్య ఇంటిదగ్గర భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలిగే సాంబారావు,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శివాజీ, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు,నాయకులు లక్ష్మణ్ రావు,సుకిన సంతాజి, తిరుపతి రావు, దామోదర్, లింగమూర్తి,కండె రావు, చందర్ రావు,భాస్కర్, మరియు ఆరె కుల నాయకులు నేరెళ్ల గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయం ఒక దేవాలయం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య







**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 19:** ఆలేరు లో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఒక దేవాలయంగా భాసిల్లుతోందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో రామకృష్ణ పరమ హంస 190 వ జయంతి మరియు పాఠశాల 41 వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విద్య, క్రమ శిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలు అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అభినందించదగిన విషయమని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా ఆలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు, ప్రజలకు మంచి విద్యనందిస్తున్న శ్రీ రామకృష్ణ విద్యాలయానికి కావలసిన సహాయసహకారాలు ప్రభుత్వం వైపునుండి గాని, బీర్ల ఫౌండేషన్ నుండి అందిస్తానని ఆయన అన్నారు. సందర్భంగా పాఠశాల వ్యవహర్త మరియు ప్రధానాచార్యులైన బండి రాజుల శంకర్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత ఆచార్య మసన చెన్నప్ప మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో నడుస్తూ మంచి పౌరులుగా తయారు కావాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల పెంపకంలో చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలేరు ఎంఇఓ ఎర్ర లక్ష్మి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రావుల మహేందర్ రెడ్డి, డా. పోరెడ్డి రంగయ్య, డా. కస్తూరి లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థి గొట్టం విజేందర్ రెడ్డి ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడి శెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శారీరక్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# మల్కం చెరువు తరహాలో తటాకాల సుందరీ కరణ-జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి






**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19:** శేరిలింగంపల్లి జోన్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీ కరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు ,లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు . ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు చెరువుల సుందరీ కరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్ ,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీ కరణ చేస్తామన్నారు .ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీ ఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు. అలాగే జోన్ పరిధిలోని దుర్గం చెరువును హెచ్ఎండిఏ , ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు చేరకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మురుగునీటి డైవర్షన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు పరిసరాలలో నివసించే ప్రజల నివాసాల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి చేరకుండా, స్వతహాగా పైప్ లైన్లతో డ్రైనేజీలకు అనుసంధానించుకునేలా అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ డిప్యూటీ శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని ,ఏఈ పావని డీసి ముకుంద రెడ్డి ఎలక్ట్రికల్ ఈ ఈ మల్లికార్జున్ వైద్యాధికారి చంద్రశేఖర్ ఎంటమాలజీ సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 19:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో కూర కాయల మార్కెట్ నిర్వహణకు అవసరమైన మార్కెట్ యార్డు నిర్మాణ స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల పంచాయతీ అధికారులు పరిశీలించారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో మార్కెట్ నిర్మించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సాబేరా బేగం గౌస్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీఓ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి హరీష్, ఎల్లారెడ్డి పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబు లు మార్కెట్ యార్డు నిర్మాణానికి అనువయిన స్థలాన్ని పరిశీలించారు. ఒదరికీ అనుకూలంగా ఉన్న స్థలంలో మార్కెట్ యార్డు పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

